TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 41 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . ఆదివారం 28 డిసెంబర్ 2025 వెల 4:00

# బాపు నిర్లక్ష్యం వల్లే ... ఏపి జలదోపిడి.!

## పాలమూరు ప్రాజెక్టు నిర్మాణం పేరుతో కాంగ్రెస్ కరప్షన్ డైవర్షన్..

### కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు



నాగర్‌కర్నూల్, డిసెంబర్ 27 (నిజాయితి) : : కాళేశ్వరం ప్రాజెక్టును పరుగులు పెట్టించినట్టు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లకపోవడం వల్ల తెలంగాణకు రావల్సిన 90 టిఎంసీల నటి హక్కు కోల్పోయామని తెలంగాన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించిన ఆమె, కాంగ్రేస్ ప్రభుత్వం పాలమేరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. శ్రీశైలం నుంచి నీటి సోర్స్ తీసుకోవటం శాస్వతంగా జల వివాధాలకు తెరలేపినట్లేనని కవిత అన్నారు. ఏపి ప్రభుత్వం వరద నీళ్ల పేరుతో నల్లమల్ల సాగర్ నిర్మిస్తుంటే, తెలంగాన ప్రబుత్వం కూడా అదే తరహాలో కొత్త ప్రాజెక్టు కట్టాల్సిన అవసరం ఉందన్నారు.

వివరాలు 2లో

## నాగర్‌కర్నూల్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో వార్షిక క్రైం రివ్యూ



క్రైం రివ్యూ నిర్వహించిన - జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు

నాగర్‌కర్నూల్, డిసెంబం 27 (నిజాయితి) : నాగర్‌కర్నూల్ సబ్ డివిజనల్ ఆఫీసర్లతో వార్షిక క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించిన– జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు

నాగర్‌కర్నూల్ సబ్ డివిజనల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల క్రైమ్ పరిస్థితులపై సమీక్ష సమావేశాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్ పి ఎన్ వెంకటేశ్వర్లు నిర్వహించారు. సబ్ డివిజన్ వారీగా క్రైమ్ కేసులను పరిశీలిస్తూ, ఇటీవల నమోదైన వివిధ రకాల కేసుల విచారణ పురోగతిపై సమీక్ష చేపట్టారు. విచారణలు సమయానికి పూర్తి చేసి న్యాయపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని, ఆలస్యం లేకుండా ప్రజాభద్రతకు సంబంధించిన అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. కేసుల నమోదు నుండి దర్యాప్తు వరకు ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ, ప్రజల నమ్మకాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. నాణ్యమైన దర్యాప్తుతో నేరస్థులను శిక్షించడమే కాకుండా, నేరస్తులు కానీ వారి హక్కులను కాపాడటం పోలీసుల బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసు, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు మహేష్,అశోక్ రెడ్డి, నాగరాజు,ఎస్ఐలు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహితీ రక్షణకు కట్టుబడి ఉంటాం - కవిత

### నాగర్‌కర్నూల్ పట్టణం విద్యానగర్‌లోని ప్రముఖ సాహితీవేత్త దివంగత కపిలవాయి లింగమూర్తి నివాసాన్ని సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



నాగర్‌కర్నూల్, డిసెంబర్ 27 (నిజాయితి) : లింగమూర్తి గారి నివాసంలో ఉన్న ఆయన రచనలకు సంబంధించిన అరుదైన తాళపత్ర గ్రంథాలను కవిత పరిశీలించారు. తెలుగు సాహిత్యానికి లింగమూర్తి గారు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆమె వ్యాఖ్యానించారు.

తాళపత్ర గ్రంథాల సంరక్షణ, భవిష్యత్ తరాలకు అందించే అవసరంపై చర్చించారు. లింగమూర్తి గారి కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మాట్లాడారు. ఆయన రచనలు, సాహిత్య ప్రస్థానం, పరిశోధనలపై వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలుగు భాష, సాహిత్య పరిరక్షణకు తెలంగాణ జాగృతి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. లింగమూర్తి గారి సాహిత్య వారసత్వాన్ని గుర్తు చేసుకున్నారు.

## ఎరుకలకు ప్రత్యేక బడ్జెట్‌గా 500 కోట్లు కేటాయించాలి

### తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ డిమాండ్




నాగర్‌కర్నూల్, డిసెంబం 27 (నిజాయితి) :

- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొల్లాపూర్ పర్యటన సందర్భంగా విజ్ఞప్తి
- ఎరుకల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలి
- సోది చెప్పే ఎరుకల మహిళలకు నెలకు ?5000 పెన్షన్ ఇవ్వాలి
- తొలి ఏకాదశి రోజున ఏకలవ్య జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి
- తట్టలు, బుట్టలు, పందుల పెంపకం వంటి కులవృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం
- బ్యాంకు సంబంధం లేకుండా ఒక్కో కుటుంబానికి ?10 లక్షల ఆర్థిక సహకారం అందించాలి
- ఇందిరమ్మిండ్లలో ఆదివాసి ఎరుకలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి
- భూమిలేని ఎరుకల కుటుంబాలకు ప్రభుత్వపరంగా 3 ఎకరాల భూమి ఇవ్వాలి
- చదువుకున్న ఎరుకల నిరుద్యోగులకు ఏకలవ్య స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలి
- రాజ్యాంగ ప్రకారం ఎరుకల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- గత ప్రభుత్వంలో అమలైన ఎరుకల ఎం పర్మినెంట్ స్కీం (జీఓ నెం. 56) కొనసాగించాలి
- పందుల పెంపకందారులకు గతంలో ఇచ్చిన ?60 కోట్ల నిధుల స్కీం పునరుద్ధరించాలి
- ఈ స్కీంతో 50 వేల ఎరుకల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు
- ఎరుకల సమస్యలపై ప్రభుత్వానికి వాయిస్ వినిపించాలని కల్వకుంట్ల కవితను కోరిన మల్లేష్...

## కలిసికట్టుగా పనిచేస్తున్న పోల్కంపల్లి జిపి కార్యవర్గం





అచ్చంపేట, డిసెంబర్ 27 (నిజాయితి) : నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో ఎంతో కాలంగా నీటి సమస్య గా ఉన్నా ఐదవ వార్డు దుర్గామాత దగ్గర కొత్త మోటర్ వేయడం జరిగిందనీ అలాగే గేటువాల్ కూడా మంచిగా చేయించారని సర్పంచ్ అంకు సురేందర్ సర్పంచ్ నారమ్మ డిప్యూటీ సర్పంచ్ మీసాల అరుణ పరుశు రాములు తెలిపారు..పోల్కంపల్లి గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని , గ్రామంలో ఏ సమస్య వచ్చిన పార్టీలకు అతీతంగా పరిష్కారం చేసుకుందాం అని, ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీలుగా విడిపోతామని ఆ తర్వాత అందరం కలిపి గ్రామ అభివృద్ధి లో పాలుపంచు కుందామని సర్పంచ్ శ్రీమతి అంకు నారమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ మెంబర్ రంగినేని సుగుణమ్మ రవి, ఏడవ వార్డ్ మెంబర్ తాడెం రేణుక రవి. ఆరవ వార్డు మెంబర్ మీసాల శివ. భాస్కర్ రెడ్డి.. అంకు ఎల్లయ్య. రాజు దొర. పుప్పాల రవీందర్. బండపల్లి గోపాల్. సుర్వి కురుమయ్య.భోజరాజు కాశీనాథం.అంకు వెంకటయ్య.జూపల్లి శ్రావణ్. మెకానిక్ నరేందర్. గ్రామపంచాయతీ సిబ్బంది మద్దెల బండ బక్కయ్య. వాటర్ మ్యాన్ బూదూరి పర్వతాలు. గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## కల్వకుర్తి టు బాదేపల్లి - బస్సు పునరుద్ధరణ



**నేరళ్లపల్లి, సిర్సవాడ, పాపగల్ గ్రామాల విద్యార్థులు, పజ్రల అవస్తలను ఆయా గ్రామల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు గ్రామ పెద్దలు అంతా వెళ్లి డిపో మేజర్‌కు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన డిఎం బస్సును పునరుద్ధరించారు.**

కల్వకుర్తి, డిసెంబర్ 27 (నిజాయితి) : కల్వకుర్తి టు బాదేపల్లి వయా సిర్సవాడ ఆవంచ బస్సును పునరుద్ధరించాలని ఆయా గ్రామాల సర్పంచులు కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిణిని కలిసి బస్సును నడపాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందిస్తూ నేటి నుంచి బస్సు పునరుద్ధరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేరళ్లపల్లి సర్పంచ్ పుష్ప సంజీవ్, సిర్సవాడ సర్పంచ్ వాస శ్రీదేవి వేణుగోపాల్, పాపగల్ సర్పంచ్ కురుమయ్య , మూడు గ్రామాల ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిచిన మరుసటి రోజు నుండే రంగంలోకి దిగిన మహిళా సర్పంచ్ లలితమ్మ



ఉప్పునూంతల, డిసెంబర్ 27 (నిజాయితి) : నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామంలో రెండు సంవత్సరాల నుండి సర్పంచ్ లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజల ఇబ్బందులను కనిపెట్టి ఇందిరమ్మ ఇళ్ల సమస్యలు మరియు బిల్లులు, నీళ్ల సమస్యలు మరియు చెత్తాచెదారం సమస్యలపై గ్రామంలోని ప్రతి వార్డు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిశీలించడం జరిగింది.గ్రామ ప్రజలు సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్ల పై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పోల జితేందర్, మాజీ సర్పంచ్ కర్నే లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు నెంబర్లు వెల్టూరి వెంకటయ్య,, కొట్టే రజిత, మాచర్ల గెలువమ్మ, బొల్లు సత్యనారాయణ, ఎల్ల పాకుల యాదయ్య, కలమండల పుష్పమ్మ, కలమండల రాములు, కలమండల లక్ష్మయ్య, కంపల్లి లక్ష్మమ్మ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# విద్యలోనే బాలికల భవిష్యత్తు .!

## - జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్



**కల్వకుర్తి, డిసెంబర్ 27 (నిజాయితి) :** కల్వకుర్తి డిసెంబర్ 27 (నిజాయితి): బాలికలకు విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. శనివారం చారకొండ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్, వంటగది, డైనింగ్ హాల్‌ను పరిశీలించడంతో పాటు వంటల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యుత్, తాగునీరు, బాత్రూంల వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ తరగతుల్లో విద్యార్థినిల గణిత, ఆంగ్లం, జీవశాస్త్రం, విషయాల్లో విద్యా సామర్థ్యాలను ప్రశ్నోత్తరాల రూపంలో పరిశీలించారు. ఆయా సబ్జెక్టుల్లో ఉన్న సందేహాలను స్వయంగా నివృత్తి చేశారు. విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రత్యేక అధికారిని ఆదేశించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, విద్యార్థినిల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

సబ్జెక్టుల వారీగా విద్యార్థినిలకు అర్థమయ్యే విధంగా బోధన జరగాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతకుముందు తిమ్మాయిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెక్స్ట్‌బుక్ మేనేజర్ నరసింహులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి మంజుల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాపు నిర్లక్ష్యం వల్లే ఏపి జలదోపిడి

మొదటి పేజీ తరువాయి

## కవిత సంచలన వ్యాఖ్యలు

పాలమూరు రంగారెడ్డిలో కొద్దిపాటి పనులు చేస్తే పూర్తయ్యే పరిస్థితులు ఉన్నప్పటికీ వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు.

**వట్టెం రిజర్వాయరులో అక్రమాలు**

వట్టెం రిజర్వాయరు పేరుతో నల్లమట్టి కోసం తీసుకున్న 9 వందల ఎకరాలు ఇప్పటికీ కాంట్రాక్టర్ల చేతిలోనే ఉన్నాయన్నారు. సిఎంకు దమ్ముంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇప్పించాలని డిమాండు చేశారు. ఈ విషయంలో రైతులు న్యాయం జరిగే వరకు జాగృతి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**నీటి వాటో అన్యాయం**

కృష్ణా నదిలో తెలంగానకు రావల్సిన 550 టిఎంసిలను పూర్తిగా వాటవడుకోలేకపోయామని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయ్యి ఉంటే అదనంగా 90 టిఎంసిలపై హక్కు వచ్చేదని తెలిపారు. కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాక ఉన్న నీటి మక్కులను కూడా వదులుకుంటుందని ఆరోపించారు.

ఏలూరు పంపు హౌస్‌లో అవినీతి

పాలమూరు రంగారెడ్డి తొలి పంపు హౌస్ అయిన ఏలూరు పంపు హౌస్‌ను అండర్ గ్రౌండుగా మార్చడంలో అప్పటి మంత్రి హరీష్ రావు అవినీతి చేశారని కవిత ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల మోటార్లు దెబ్బతిన్నాయని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో పనిచేయడం లేదన్నారు.

**నాగర్‌కర్నూల్ అభివృద్ధిపై ఆవేదన**

1904 నుంచి ఇప్పటివరకు నాగర్‌కర్నూల్ జిల్లాకు రైలు రాకపోవడం దారుణమని కవిత అన్నారు. గద్వాల-మాచర్ల రైల్వే లైన్ పూర్తి చేయాల్సిన బాధ్యత స్థానిక ఎంపీ తీసుకోవాలన్నారు. మల్లెల తీర్థాన్ని "తెలంగాణ ఊటీ"గా అభివృద్ధి చేయవచ్చని, జిల్లాలో అక్షరాస్యత కేవలం 54 శాతమే ఉండటం బాధాకరమన్నారు. సామాజిక తెలంగాణ సాధనే జాగృతి లక్ష్యమని,80 శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే ఇస్తామని తెలిపారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# తెల్కపల్లిలో ప్రారంభమైన శాశ్వత ఆధార్ సేవలు

**తెల్కపల్లి, డిసెంబర్ 27 (నిజాయితి) :** ఎంతో కాలంగా తెల్కపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న శాశ్వత ఆధార్ సెంటర్ సమస్య తీరిపోయింది. స్థానిక తమశీల్దార్ కార్యాలయం ముందే శాశ్వత ఆధార్ సెంటర్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శాశ్వత ఆధార్ సెంటర్ నిర్వాహకుడు గడ్డమీది శ్రీహరి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబఎబాటులో ఉండి నిరంతర సేవలు అందిస్తానని అన్నారు.

తెలకపల్లిలో ఆధార్ సెంటర్ కోసం పోరాటం చేసి సహకరించిన స్థానిక యువకుడు ఆర్ మల్లేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన శాశ్వత ఆధార్ సెంటర్ నిర్వాహకుడు గడ్డమీది శ్రీహరి

తెలకపల్లి ప్రజల కోసం ఆధార్ సెంటర్ మన తెలకపల్లిలో ఏర్పాటు చేయాలని స్థానిక యువకుడు రెడ్డపాకుల మల్లేష్ బాబు ఎన్నోసార్లు పోరాటం చేసి సహకరించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని శాశ్వత ఆధార్ సెంటర్ నిర్వాహకుడు గడ్డమీది శ్రీహరి పేర్కొన్నారు.



## పేదలకు అమ్మినట్లు సాదా కాగితాలు రాసిచ్చిన వట్టిపల్లి రాజేశ్వర్ రావు దొరా ..?

# పట్టాలు చేయనీకె 3 దవాఖ్దాలకు పైనే పట్టింది

## రైతు బంధు నీకే ముడుతుంది, బ్యాంకు లోన్లు నీకేనాయె...

**ఇకనైనా పట్టాలు చేయకపోతే,**

# హలో బిఎస్‌పి - 30న చలో వట్టిపల్లి



**తెల్కపల్లి, డిసెంబర్ 27 (నిజాయితి) :** వట్టిపల్లి రాజేశ్వర్ రావు ఆయన అమ్మిన భూములు, ప్లాట్స్ పేదలకు రిజిస్ట్రేషన్ చేయకపోతే, ఈ నెల 30న హలో బహుజన ఛలో వట్టిపల్లికి పిలుపునిస్తాము - బిఎస్పీ.

ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో తెల్కపల్లి మండలం, వట్టిపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా జోనల్ ఇంచార్జ్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ తెల్కపల్లి మండలం, వట్టిపల్లి గ్రామస్తుల పట్ల అదే గ్రామానికి చెందిన రాజేశ్వర్ రావ్ గారి వైఖరి, ఆయన బాష కూడా అవమానకరంగా ఉందని, గ్రామస్తుల పట్ల ఆయన వైఖరినీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గ్రామంలో భూములు, ఆస్తులు రాజేశ్వర్ రావు పేరు మీద ఉన్నాయని - ఇట్టి భూములను, ఆస్తులను పేద ప్రజలకు గతంలో పలుమార్లు అమ్మడం జరిగిందన్నారు. అమ్మిన భూములను, ప్లాట్స్ ను రిజిస్ట్రేషన్ చేయకుండా పేదలను, బడుగు, బలహీన వర్గాల ప్రజలను నిరంతరం మోసం చేయడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇ గ్రామానికి చెందిన ఉప్పరి ఆంజనేయులుకు సర్వే. నెంబర్.1లో 380 గజాల ప్లాట్ ను దాదాపు 30 ఏండ్ల క్రితం అమ్మడం జరిగింది. దాదాపు 30ఏండ్ల క్రితం ఉప్పరి ఆంజనేయులు భూమి పాస్ పుస్తకాలు బ్యాంకులో కుదువపెట్టుకోవడం జరిగింది. అట్టి పాస్ పుస్తకాలను ఉప్పరి ఆంజనేయులు దాదాపు 20 ఏండ్ల క్రితం అక్షరాల 3,20,000/-ల రూపాయలు బ్యాంక్ లో కట్టి విడిపించుకోవడం జరిగింది. దీనికి బదులుగా 380 గజాల బావి ఉన్న ప్లాట్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఇదే ఉప్పరి ఆంజనేయులు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఎస్సీ మాల కులానికి చెందిన దాసరి స్వామికి సపోర్ట్ చేయడం జరిగింది. జనరల్ స్థానంలో ఎస్సిలకు ఎలా సపోర్ట్ చేస్తావురా అనీ చెప్పలేని మాటల్లో రాజేశ్వర్ రావ్ బూతులు తిడుతూన్నాడు. జల్లెల వెంకటేష్ యాదవ్ 220 గజాల ప్లాట్ కూడా గతంలో రాజేశ్వర్ రావ్ గారి పేరు మీద ఉండే. ఇట్టి ప్లాట్ ను జల్లెల వెంకటేష్ యాదవ్ తన దగ్గరున్న ఆధారాలతో తన పేరు మీదకి మార్చుకోవడం జరిగింది. వెంకటేష్ యాదవ్ తల్లిదండ్రులు రాజేశ్వర్ రావ్ గారికి 40 ఏండ్లు జీతం ఉన్నందుకు, పాస్ బుక్కులు కుదువ పెట్టి లోన్ తీసుకున్నందుకు, గొర్ల లోన్ తీసుకున్నందుకు, ఆవులు అమ్మి డబ్బులు తీసుకున్నందుకు 220 గజాల ప్లాట్ రాజేశ్వర్ రావ్ గతంలో ఇవ్వడం జరిగింది. ఇట్టి ప్లాట్ విషయం ప్రస్తుతం కోర్ట్ లో నడుస్తున్నది. కోర్ట్ లో ఉప్పరి ఆంజనేయులు, జల్లెల వెంకటేష్ కు మద్దత్తుగా సాక్ష్యం చెప్పడం జరిగింది. కావున ఇప్పుడు ఇ ఇద్దరినీ రాజేశ్వర్ రావు గారు తీవ్రంగా వేదిస్తున్నారు. అట్లాగే గ్రామంలో అనేకమంది ప్లాట్స్, భూములు ఇంకా రాజేశ్వర్ రావ్ గారి పేరుమీదనే ఉన్నాయి. తక్షణమే వీటి అన్నింటినీ రాజేశ్వర్ రావు పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు రిజిస్ట్రేషన్ చేయాలనీ డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చేయని పక్షంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, దళిత- బహుజన సంఘాల నాయకులను అందరినీ కలుపుకొని ఇ నెల 30న ఛలో వట్టిపల్లికి పిలుపుస్తున్నామని అన్నారు. తెల్కపల్లి మండలంలో పని చేస్తున్న అధికారులకు ముఖ్యంగా %ూ×, వీ=ూ% గారికి కూడా పేదలపై, బడుగు, బలహీన వర్గాల వారిపై అక్రమ కేసులు నమోదు చేయొద్దని విన్నవించారు. అక్రమ కేసులు నమోదు చేస్తే, అక్రమ కేసులకు వ్యతిరేకంగా బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామనీ హెచ్చరించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్, అచ్చంపేట్ అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, మండల నాయకులు నాగరాజు, శివ, రాజశేఖర్ మరియు గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఎత్తపు విష్ణు, మాజీ ఎంపీటీసీ కుమార్, దాసరి చెన్నయ్య, బొల్లం తిరుపతయ్య, నీలం వెంకటేష్, ఎత్తపు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికలు సెమీ ఫైనల్ !

# అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్ !!

# మళ్లీ సిఎం కేసీఆర్ ఎన్నిక తథ్యం- కేటిఆర్





**మమబూబాబాద్, డిసెంబర్ 27 (నిజాయితి) :** మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు సెమీ ఫైనల్ మాత్రమేనని, అసెంబ్లీ%-%పార్లమెంట్ ఎన్నికలే అసలైన ఫైనల్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా కారు గుర్తుకే ఓటు వేయడమే లక్ష్యంగా పనిచేయాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నిక ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, రెండేళ్లు గడిచినా ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రైతు బంధును రెండుసార్లు ఎగ్గొట్టి రైతులను మోసాగించారని అన్నారు. కేసీఆర్ పాలనలో 11 సార్లు రూ.73 వేల కోట్లు రైతుబంధు ద్వారా 75 లక్షల మంది రైతులకు సాగు పెట్టుబడి నేరుగా ఖాతాల్లో జమ అయ్యేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రైతుబంధు కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందన్నారు.

కౌలు రైతులకు రూ.12 వేలు, వ్యవసాయ కూలీలకు వెయ్యి రూపాయలు, మహిళలకు ఆర్థిక సాయం, విద్యార్థులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం, విదేశీ విద్య ఇలా చెప్పిన హామీలన్నీ ఉత్తవేనన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలకు రెండేళ్లు దాటినా జాడే లేదన్నారు.

**ఫ్రీ బస్సు పేరుతో భారం**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో పురుషులపై డబుల్ చార్జీలు, పాస్ చార్జీల పెంపుతో ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. హామీల గురించి ప్రశ్నిస్తే కేసీఆర్‌ను, బీఆర్ఎస్ నేతలను తిట్టడమే పనిగా పెట్టుకుందన్నారు.

ఫోన్ టాపింగ్, కార్ రేస్, కాళేశ్వరం అంటూ రోజుకొక డైవర్షన్ చేసి బంగారం లాంటి తెలంగాణను అధోగతి పాలుచేశారని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని పాలన చేతకాక ఢిల్లీకి సంచుల్లో డబ్బులు మోయడమే తెలుసునని ఆరోపించారు.

వ్యక్తిగత విమర్శలు చేయడం తమ సంస్కారం కాదని, 71 ఏళ్ల కేసీఆర్‌పై దిగజారి మాట్లాడటం సీఎం స్థాయికి తగదన్నారు. అవసరమైతే ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూకే కాకుండా మానుకోట గిరిజనుల గోర్ భాషలో కూడా సమాధానం ఇవ్వగలనన్నారు.

పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ అని, రాబోయే మున్సిపల్, ప్రాదేశిక ఎన్నికలు సెమీ ఫైనల్ అని, ఆ తర్వాత అసెంబ్లీ%-%పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్ అని కేటీఆర్ పేర్కొన్నారు.

గతంలో చేసిన పొరపాట్లు పునరావృతం చేయకుండా, ప్రతి ఎన్నికలో పార్టీ బీ%-%ఫారం ఎవరికి ఇస్తే వారి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

గ్రామాలకు వచ్చే నిధులు ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి చేతుల్లో ఉండవని, నేరుగా పంచాయతీలకే నిధులు వెళ్లేలా అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించిందని కేటీఆర్ స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్‌రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, భానోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి కేటీఆర్‌కు అపూర్వ స్వాగతం పలికారు.

# ఆయన చేపలు తిన్నారు ఈయన కోడి కూర తిన్నారు జగన్, కేసీఆర్‌లపై జగ్గారెడ్డి సెటైర్లు



**విజయవాడ, డిసెంబర్ 27:** మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ జగన్, కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సెటైర్లు విసిరారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలపై ఉన్నత స్థాయిలో చర్చ జరగాలన్నారు. నీటి ప్రాజెక్టులు, కేటాయింపులపై ఇరు రాష్ట్రాల సీఎంలు కూర్చుని మాట్లాడుకుంటారని తెలిపారు. గతంలో కేసీఆర్.. జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నారని.. జగన్ హైదరాబాద్‌లో కేసీఆర్ ఇంటికి వచ్చికోడి కూర తిన్నారంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అంత దిగజారి వ్యవహరించరని స్పష్టం చేశారు. ప్రభుత్వపరంగా సీఎంలు, ఆశాఖ మంత్రులు చర్చించాల్సిన అంశాలపై తానేమీ మాట్లాడనని తెలిపారు. గతంలో జగన్, కేసీఆర్‌లు వీటిపై ఎప్పుడైనా చర్చలు చేశారా అని ప్రశ్నించారు. మీడియా వాళ్లు వారిని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని, ఇరు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనేదే తన ఆకాంక్ష అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.అది ఒక చరిత్ర.జగ్గారెడ్డి ఇంకా మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేది ఒక చరిత్రన్నారు. ఆనాడు ప్రజల భాగస్వామ్యంతో విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేశారని తెలిపారు. గుంటూరు నుంచి విశాఖ వెళ్లి ఆ ఫ్యాక్టరీ కోసం పోరాటాలు చేశారని గుర్తుచేశారు. 1970లో ఇందిర గాంధీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై పార్లమెంటులో ప్రకటించారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం విశాఖ స్టీల్ ఫ్లాంట్‌ను కాంగ్రెస్ జాతికి అంకితం చేసిందని చెప్పుకొచ్చారు. రూ.14 వేల కోట్లతో ఏర్పాటు చేసిన స్టీల్ ప్లాంట్ వల్ల విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. వేలు, లక్షల కుటుంబాలు స్టీల్ ప్లాంట్‌పై ఆధారపడి జీవనం సాగించారన్నారు. ఆనాటి ఉద్యమం ద్వారా అనేక మంది నాయకులుగా ఎదిగారని తెలిపారు. వెంకయ్య నాయుడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా ఎదిగారని అన్నారు.జగన్ ఎందుకు మాట్లాడరు.యూపీఏ ప్రభుత్వంలో నష్టాలను భర్తీ చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతూ వచ్చారన్నారు. రూ.14 వేల కోట్లతో ప్రారంభించిన స్టీల్ ప్లాంట్ విలువ నేడు రెండున్నర లక్షల కోట్ల సంపదకు చేరిందని వెల్లడించారు. దీనిపై మోదీ కన్నుపడటంతో ఎవరికో కట్టపెట్టాలనే దురుద్దేశంతో కుట్రలు మొదలయ్యాయని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రం విడిపోయిందన్నారు. విభజన వల్ల ఏపీలో కాంగ్రెస్‌ను ప్రజలు పూర్తిగా ఓడించారన్నారు. విభజన అనంతరం చంద్రబాబు, జగన్‌లు సీఎంగా చేశారని.. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యారన్నారు. పోలీసులు ఏ ప్రభుత్వం ఉంటే వారికే వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. రెండు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ స్టీల్ ఫ్లాంట్ కూడా కట్టపెట్టేలా కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో మాజీ సీఎం జగన్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. సోనియా గాంధీ రాజకీయంగా నష్టపోతామని తెలిసి కూడా విభజన చేసి మాట నిలపెట్టుకున్నారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ... ఆంధ్రుల హక్కు అని.. దానికి కాపాడుకోవాలని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయింది



**రాయపోల్, డిసెంబర్ 27:** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం గొల్లపల్లి, ఉదయాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భూపాల్, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనకయ్య, వార్డు సభ్యులు సత్తయ్య, కనకయ్య, రవి, నాయకులు కుమార్, మహేష్, కనకయ్య స్వామి, నర్సింలు స్వామి తదితరులు హైదరాబాద్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలతో బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని అమలు చేసిన పార్టీ బీఆర్ ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రైతులు, పేదలు, మహిళలు, యువతకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు.గ్రామాల అభివృద్ధికి నిధులు, సంక్షేమ పథకాలు నిలిచిపోయే పరిస్థితి ప్రస్తుతం నెలకొందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులందరూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తాం"ని, అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు హన్మండ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కేసు తప్పించుకున్న నటి సోదరుడు పోలీసుల గాలింపు




**హైదరాబాద్, డిసెంబర్ 27:** మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వీల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# ఆన్‌లైన్ గేమ్స్‌కు మరొకరు బలి



**మేడ్చల్, డిసెంబర్ 27:** జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నా డు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది.ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# యాన్యువల్ క్రైమ్ రిపోర్టు-2025 విడుదల సంచలన విషయాలు వెల్లడించిన సజ్జనార్



**హైదరాబాద్:** హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది (2025 నేరాలు తగ్గినట్లు కమిషనర్ ఆఫ్ పోలీస్ సజ్జనార్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 15 శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వెల్లడించారు. కానీ, మహిళలు, చిన్నారులపై మాత్రం నేరాలు పెరిగినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించిన సీపీ సజ్జనార్.. 2025 యాన్యువల్ క్రైమ్ రిపోర్టును విడుదల చేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది క్రైమ్ రేట్ 15 శాతం తగ్గగా.. హైదరాబాద్ కమిషనరేట్‌లో కేసుల సంఖ్య 2024తో పోలిస్తే 14 శాతం తగ్గిందని చెప్పుకొచ్చారు. మహిళలపై నేరాల సంఖ్య పెరిగిందని.. 2024 సంవత్సరంతో పోలిస్తే 6 శాతం మేర పెరిగిందని తెలిపారు.చిన్న పిల్లలపై నేరాల( ఫోక్సో కేసులు) విషయంలోనూ గతేడాదితో పోలిస్తే 27 శాతం పెరిగినట్లు సీపీ సజ్జనార్ వెల్లడించారు. సైబర్ క్రైమ్ నేరాలు గతేడాదితో పోలిస్తే 8 శాతం తగ్గాయని.. మొత్తం 2,286 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ మోసాలకు సంబంధించి 740 కేసులు, మ్యాట్రిమోని మోసాలు-12, వాట్సాప్ డీపీ మోసాలు-8, జాబ్ పేరుతో మోసాలు-43, ఓటీపీ మోసాలు-458 కేసులు నమోదైనట్లు సజ్జనార్ వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే రేప్ కేసులు తగ్గాయని.. మొత్తం 405 కేసులు నమోదైనట్లు తెలిపారు. 2024తో పోలిస్తే హత్య కేసులు తగ్గాయని.. 69 కేసులు రికార్డైనట్లు ఆయన పేర్కొన్నారు. కిడ్నాపింగ్ కేసుల విషయంలోనూ పోయిన సంవత్సరంతో పోలిస్తే తగ్గాయని.. 166 మాత్రమే నమోదు అయ్యాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలపై 3,190, చీటింగ్ 4,536 కేసులు రికార్డు అయ్యాయని తెలిపారు. డ్రగ్స్ కేసులకు సంబంధించి గతేడాదితో పోలిస్తే కేసులు పెరిగాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ వ్యవహారంలో ఈ ఏడాది 368 కేసులు నమోదయ్యాయని.. 2,690 మంది నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో 26,379 ఫిర్యాదులు అందాయని.. రూ.319కోట్లు నష్టం, రూ.54 కోట్లను అధికారులు హోల్డ్ చేసినట్లు తెలిపారు. క్రైమ్ విషయంలో కమిషనరేట్ పరిధిలో మొత్తం 19,831 కేసులు నమోదయ్యాయని.. కోర్టులో 4,463మందికి శిక్షలు ఖరారైనట్లు తెలిపారు.ఇక, ట్రాఫిక్ విషయానికొస్తే.. సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు గతేడాదితో పోలిస్తే పెరిగాయని.. మొత్తం 1,26,140 కేసులు రికార్డైనట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2024తో పోలిస్తే తగ్గి 49,732 కేసులు నమోదైనట్లు చెప్పారు. మొత్తం 52,803 మందికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్స్ కేసులు భారీగా పెరిగాయని.. 7,808 నమోదైనట్లు చెప్పారు. ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల కేసులు 2,679 నమోదు అవ్వగా 294మంది మృతిచెందారని.. 2,950మందికి గాయాలైనట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో పాదచారులు 105మంది మృతిచెందగా.. 788 మందికి గాయపడినట్లు చెప్పారు. భరోసా సెంటర్ ద్వారా 2025లో 85 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు వెల్లడించారు.షీటీమ్స్‌కు సంబంధించి 1,114 కేసులు నమోదు అవ్వగా.. 3,817 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ కింద 896 మంది పిల్లలను రెస్క్యూ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆపరేషన్ ముస్కాన్ పేరుతో మొత్తం 1,247 మందిని రక్షించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో క్రైమ్ రేట్ పెరిగిందంటూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కామెంట్ పైనా సీపీ సజ్జనార్ స్పందించారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ కంట్రోల్లోనే ఉందని.. గతంతో పోలిస్తే క్రైమ్ రేట్ తగ్గిందని చెప్పుకొచ్చారు. ఒక్క సెన్సేషనల్ కేసుతో క్రైమ్ పెరిగినట్లు కాదని ఈ సందర్భంగా సజ్జనార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో పోలిస్తే హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్, క్రైమ్ రేట్ అదుపులోనే ఉందని చెప్పారు.

# సూర్యాపేట జిల్లా 113 గ్రామాలకు తాగునీరు బంద్ 25 రోజులుగా



**సూర్యాపేట జిల్లా:** తెలుగు రాష్ట్రాలకు జీవనాధారమైన కృష్ణానది నీరు తీవ్ర కాలుష్యానికి గురవుతోంది. నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని, పారిశ్రామిక వ్యర్థాలను నిర్లక్ష్యంగా వదలడం వల్ల తాగునీటికి కూడా పనికిరాని దుస్థితి ఏర్పడింది. దీనితో సూర్యా పేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవ ర్గంలోని 113 గ్రామాలకు గత 25 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయి ఉంది. దీంతో ఈ జిల్లాలో సాగునీరు, తాగునీటి అవసరాల కోసం కృష్ణా నదిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. కృష్ణానదిని కాపాడాలని, కాలుష్యాన్ని అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని నేరుగా నదిలోకి వదిలేస్తున్నారు. అంతేకాకుండా, రాత్రివేళల్లో పారిశ్రామిక వ్యర్థాలను, రసాయనాలను తీసుకువచ్చి రహస్యంగా నదిలో కలుపుతున్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల కృష్ణానీరు తాగడానికి కూడా పనికిరాకుండా పోతోంది. ఈ జిల్లాలో గత 25 రోజులుగా 113 గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీనితో ఆయా గ్రామాల్లోని వేలాది కుటుంబాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. నదిని శుభ్రపర్చాలని, కాలుష్యానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇదిలా ఉంటే.. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ నిర్వహణ పనుల కారణంగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో సుమారు 36 గంటల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ తతంగం ఎన్నాళ్ల నుంచి జరుగుతుందని, తాజాగా ఓ సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్‌ని పట్టుకున్న స్థానికులు అధికారులకు అప్పగించారు. అలానే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. తాగే నీళ్లలో మనుషుల వ్యర్థాలు అన్‌లోడ్ వ్యవహారంపై హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు)పై విమర్శలు చేస్తున్నారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఖాయమా : దానం నాగేందర్



**ఖైరతాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపులు, ఉపఎన్నికల చర్చలు జోరందుకున్న తరుణంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన తన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతని చ్చారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు పూర్తి ధైర్యం ఉందని.. ఆ బలం తన వెన్నంటి ఉండే కార్యకర్తల ద్వారా నే వచ్చిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల అండ"తోనే తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. ఒకవేళ ఉపఎ న్నిక వస్తే ఖైరతాబాద్ గడ్డపై మళ్లీ గెలిచి చూపిస్తానని సవాల్ విసిరారు.దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం గత కొంత కాలంగా అనేక మలుపులు తిరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై ఖైరతాబాద్ నుండి విజయం సాధించిన ఆయన.. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మారడమే కాకుండా.. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. అయితే.. అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయకు ండానే మరో పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యా దు చేసింది. ఈ 'అనర్హత పిటిషన్' వ్యవహారం ప్రస్తుతం న్యాయ స్థానంలో ఉండటంతో ఏ క్షణమైనా ఉపఎన్నికలు రావచ్చనే ప్రచారం సాగుతోంది.ఈ నేపథ్యంలోనే దానం నాగేందర్ బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజా స్వామ్యంలో ముఖ్యమంత్రి పదవికి ఇచ్చే కనీస గౌరవాన్ని బీఆర్ ఎస్ నేతలు మరిచారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రాధినేతను ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడటం ఆ పార్టీ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. ఎదుటివారిపై విమర్శలు చేసేటప్పు డు, ప్రతివిమర్శలను కూడా తట్టుకునే శక్తి ఉండాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విపక్షాలు బురదజల్లుతున్నాయని ఆయన ఆరోపించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో తనకున్న పట్టును నిరూపించుకోవడానికి దానం సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. కోర్టు తీర్పు ఎలా ఉన్నా.. ఒకవేళ ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆయన తన క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. ఒకవేళ రాజీనామా చేయాల్సి వస్తే.. అది తనకు రాజకీయంగా నష్టం కాదని ప్రజల ఆశీర్వాదం తనకే ఉంటుందని ఆయన భావిస్తున్నారు. ఈ పరిణామాలు ఖైరతాబాద్‌లో రాజకీయ వేడిని మరింత పెంచాయి.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**కోదాడ, డిసెంబర్ 27 :** ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగానూ చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశ, విదేశాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కోసం ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర"మంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కుడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ పాల్గొన్నారు.

# వేములవాడలో అక్రమ దర్శనాల దందా ఏడుగురిపై కేసు నమోదు



**రాజన్న సిరిసిల్ల జిల్లా :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం వేములవాడ రాజన్న ఆలయంలో కొందరు వ్యక్తులు భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు 'బ్రేక్ దర్శనం' చేయిసామంటూ నమ్మించి, వారి వద్ద నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. భీమేశ్వర ఆలయ పరిసరాల్లో ఈ అక్రమ వసూళ్లు జరుగుతుండగా, అప్రమత్తమైన ఆలయ భద్రతా సిబ్బంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై ఆలయ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. భక్తులను మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్న ఏడుగురు వ్యక్తులపై వేములవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. సాధారణంగా పండగలు, సెలవు దినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటాన్ని గమనించి, క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన పనిలేకుండా త్వరగా దర్శనం చేయిస్తామని ఈ ముఠా భక్తులను ప్రలోభపెడుతున్నట్లు విచారణలో తేలింది. ఇలాంటి అక్రమ పద్ధతుల ద్వారా సామాన్య భక్తులకు ఇబ్బంది కలగడమే కాకుండా, ఆలయ నిబంధనలకు విఘాతం కలుగుతోందని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మరియు పోలీసులు భక్తులకు కీలక విన్నపం చేశారు. ఆలయ ప్రాంగణంలో లేదా బయట ఎవరైనా బ్లాక్ టికెట్లు అమ్ముతున్నా, త్వరగా దర్శనం చేయిస్తామని డబ్బులు అడిగినా వారి మాటలు నమ్మవద్దని సూచించారు. దర్శనం కోరుకునే వారు కేవలం దేవస్థానం ఏర్పాటు చేసిన అధికారిక కౌంటర్లలో మాత్రమే టికెట్లు కొనుగోలు చేయాలని కోరారు. నిబంధనలు అతిక్రమించి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో కూడా నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు.

# తిరుమల వైకుంఠ ద్వార దర్శనం



**తిరుపతి:** ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న మాట్లాడారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# ఎంతకు దిగజారారు పవన్ ఫొటోపై అసభ్యకర పోస్ట్

**గుంటూరు, డిసెంబర్ 27:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై తరచుగా అనుచిత పోస్టులు పెట్టడం సంచలనం రేపుతోంది. రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అసభ్యకరమైన వ్యాఖ్యలతో పవన్‌ను ఉద్దేశించి పలువురు అనుచిత పోస్టులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇలాంటి కేసుల్లో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు తాజాగా మరోసారి పవన్‌పై అసభ్యకరమైన పోస్టు పెట్టడం తీవ్ర కలకలం రేపుతోంది. అది కూడా ఇటీవల ఇప్పటంలో ఓ వృద్ధురాలిని పవన్ కలిసిన ఫొటోలను అసభ్యకర రీతిలో పోస్టు చేశాడో వ్యక్తి. దీనిపై జనసేన నేతలు, కార్యకర్తలు, పవన్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఇచ్చిన మాట కోసం ఇటీవల గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి పవన్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆమె కాళ్లను



నమస్కరించడంతో పాటు.. వృద్ధురాలిని మాతృభావంతో ఆప్యాయంగా ఆలింగం చేసుకున్నారు డిప్యూటీ సీఎం. అంతేకాకుండా వృద్ధురాలికి రూ.50వేలు, మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఎప్పుడూ అండగా ఉంటానని పవన్ భరోసా ఇచ్చారు. పవన్ రాకతో వృద్ధురాలు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేసింది. అయితే, సదరు వృద్ధురాలిని పవన్ ఆలింగనం చేసుకున్న ఫొటోను తప్పుడు దృష్టితో చూసిన ఓ వ్యక్తి.. అనుచిత వ్యాఖ్యలతో దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. నిందితుడు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జనసైనికులు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనుచితంగా పోస్ట్ చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు

# రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం

**అమరావతి, డిసెంబ్ 27:** రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సీఆర్డీఏ కార్యాలయంలో త్రీ మెన్ కమిటీ (శనివారం) సమీక్ష నిర్వహించింది. అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. జరీబు భూ సమస్యలపై సర్వే పూర్తయిందన్నారు. జరీబు భూములపై జెన్యూన్‌గా ఎవరికి ఇవ్వాలి అనేదానిపై కమిటీ రిపోర్ట్ తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పది సెంట్లు కంటే తక్కువ ప్లాట్లు ఉన్నవాళ్లు 415 మంది ఉన్నారని... వారి సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామన్నారు. 2013 కంటే ముందు భూములు ఇచ్చిన రైతులు కూడా తమను ల్యాండ్ పూలింగ్ కింద పరిగణించమని అడుగుతున్నారని... కానీ అవి చట్టపరంగా సాధ్యం కావడం లేదని కేంద్రమంత్రి అన్నారు. వీధి పోటు భూములకు సంబంధించి సుమారు 150 ఉన్నాయని.. వీధి పోటుకు సంబంధించి మరో రెండు అంశాలు రైతుల కోరుతున్నారని. ఆ అంశాలను తర్వాత పరిగణిస్తామని స్పష్టం చేశారు. త్రీ మెన్ కమిటీ నిర్ణయం ప్రకారం తిరిగి లంక భూముల విషయంలో 356కు గాను 79 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. మిగిలిన వారిని కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోమని కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ సమస్యలపై కూడా ఈ రివ్యూలో చర్చించినట్లు తెలిపారు. లార్జ్ రిటర్నబుల్ ప్లాట్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని.. పరిష్కారం దిశగా వర్క్ చేస్తున్నామన్నారు. హెల్త్ కార్డ్స్, పెన్షన్లు



తదితర అంశాలపై కూడా చర్చించినట్లు చెప్పారు. స్థానికంగా 1596 మందిని క్యాపిటల్ వర్క్స్‌లో అధికారులు జాయిన్ చేసుకున్నారని.. ఇవి కాకుండా మరో 10 వేల మందిని రాజధానిలో ఉండే స్థానికులను కలిపే విధంగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను జనవరి 1 నుంచి ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామన్నా రు. పెండింగ్ ఉన్న 2% రైతులకు కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని ఒక్కోటిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటి వరకు లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు. వారందరికీ పెన్షన్లు ఇస్తాం: ఎమ్మెల్యే శ్రావణ్ ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్ల నిర్మాణలు, భారీ వాహనాల రాకపోకల వల్ల కొన్ని చోట్ల స్మశాన ప్రాంతాలు ఇబ్బందికరంగా మారుతు న్నాయన్నారు. మల్కాపురం, వెంకటాపురం గ్రామాల్లో స్మశానాలు లేవని... అలాగే మరికొన్ని ప్రాంతాల్లో బరెల గ్రౌండ్ ఏర్పాటు చేయాలని చెప్పామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నాలుగు వేలకు పైగా పెన్షన్లను రిజెక్ట్ చేశారని.. ఎవరెవరికి పెన్షన్లు మిస్ అయ్యాయో వాటి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే కొత్తగా పెళ్లయిన వారికి కూడా పెన్షన్లు అందజేయాలని చూస్తున్నామని చెప్పారు. శవ రాజకీయాలు మానుకోండి అమరావతిలో భూమి ఇచ్చిన వారికి బిలో పావర్టీ లైన్ ( తో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిన్న జరిగిన ఒక గ్రామ సభలో మాట్లాడుతూ ఉండగా రైతు రామారావు అకస్మాత్తుగా మరణించడం జరిగిందన్నారు. ఆ రైతుకు ఐదు ఎకరాల భూమి ఉందని... సభలో కూడా రామారావు మాట్లాడుతూ తమకు అందించే భూమి ఎక్కడ వస్తుందో స్పష్టంగా చెప్పాలని అడిగార న్నారు. చాలా వివరంగా, ఆయన మామూలుగా మాట్లాడుతూ ఉండగా అనుకోకుండా జరిగిన ఘటనను కొన్ని పత్రికలు, వైసీపీ నాయకులు శవాల మీద రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏమీ లేని చోట ఇలాంటి దుష్ప్రచారాన్ని చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ కార్యకర్తల వీరంగం జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం

**పశ్చిమ గోదావరి జిల్లా డిసెంబర్ 27:** పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. (శుక్రవారం) రాత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటం ఉన్న ఫ్లెక్సీ వద్ద మేకపోతును నరికి, ఆ రక్తంతో వైఎస్ జగన్‌కు రక్తాభిషేకం చేశారు. ఓ కార్యకర్త మేక తల పట్టుకుని వీరంగం సృష్టించాడు. జగన్ పుట్టినరోజు (డిసెంబర్ 21) జరిగి ఆరు రోజులు దాటినా, '2029లో గంగమ్మ జాతర రప్ప రప్ప' అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జంతు హింస చట్టం కింద కేసు నమోదు చేసే అవకాశం ఉంది. ఇటీవల జగన్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి జంతు బలి ఘటనలు జరిగి, అనేక చోట్ల వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. ఈ చర్యలు స్థానిక ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఇలాంటి రాజకీయ వేడుకలు శాంతియుతంగా జరపాలని అధికారులు సూచిస్తున్నారు.



# జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి,డిసెంబరు 27 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాల పునర్విభజనపై డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయనుంది. సీఎం చంద్రబాబు జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై శనివారం రోజున సచివాలయంలో.. మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా పలు కీలక అంశాల మీద చర్చించారు. ఈ సమావేశంలోనే ఏపీలో జిల్లాల పునర్విభజనపై చంద్రబాబు మంత్రులకు, అధికా రులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మదనపల్లె, పోలవరం, మార్కాపురం జిల్లాలను ఏర్పాటు చేయనున్నట్లు నవంబర్ నెలాఖరులో ప్రకటించింది. అలాగే కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలం ఏర్పాటుపైనా నవంబ ర్ 27న ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రాథమిక నోటిఫికేషన్ మీద అభ్యంతరాలు తెలపడానికి ఏపీ ప్రభుత్వం నెల రోజులు సమయం ఇచ్చింది. ఈ గడువు డిసెంబర్ 27తో పూర్తికాగా.. ప్రాథమిక నోటిఫికేషన్ మీద వ్యక్తమైన అభ్యంతరాలపై సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులతో చర్చించారు.



రాష్ట్రవ్యాప్తంగా 927 అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అభ్యంతరాల పరిశీలన అనంతర ం.. మార్పులు, చేర్పులతో డిసెంబర్ 31వ తేదీన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్విభజనపై తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది. మరోవైపు జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా రాజంపేటను వైఎస్సార్ కడప జిల్లాలో కలిపి, రాయచోటిని మదనపల్లి జిల్లాలో కలిపే ప్రతిపాదనలపై ఏపీ ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే కురిచేడు, దొనకొండ ప్రాంతాలను మార్కాపురం జిల్లాలో కలపటంతో పాటుగా.. పొదిలిని ప్రకాశం జిల్లాలో కలపాలనే ప్రతిపా దనపైనా చర్చించినట్లు సమాచారం. రైల్వే కోడూరును తిరుపతి లో, గూడూరును నెల్లూరులో కలపాలనే ప్రతిపాదనపైన చర్చించి నట్లు తెలిసింది. ఈ విషయం మీద మరోసారి సమావేశమై.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ తర్వాత డిసెంబర్ 31వ తేదీన తుది నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. మరోవైపు రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లాతో పాటుగా.. మార్కాపురం వాసులు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నట్లుగా మార్కాపురం ప్రత్యేక జిల్లాగా, మదనపల్లెను జిల్లాగా ఏర్పాటు చేయాలని నవంబర్ నెలలో ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రివర్గ ఉపసంఘం నివేదికను పరిశీలించిన అనంతరం.. సీఎం చంద్రబాబు ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

# నడిరోడ్డుపై నిలబడి ధర్మాన బ్రదర్స్‌కు దువ్వాడ సవాల్

**శ్రీకాకుళం, డిసెంబర్ 27:** జిల్లాలో వైసీపీ రాజకీయాలు రచ్చకెక్కాయి. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వర్సెస్ ధర్మాన సోదరుల మధ్య వివాదం చిలికిచిలికి గాలివానగా మారింది. దువ్వాడను వైసీపీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత ధర్మాన సోదరులు కుట్రకు తెరలేపారనే వ్యాఖ్యలు చేస్తూ గత కొంతకాలంగా ధర్మాన సోదరుల అక్రమాలపై దువ్వాడ గళమెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం దువ్వాడ సతీమణి దివ్వెల మాధురికి నిమ్మాడకు చెందిన వైసీపీ కార్యకర్త ఫోన్ కాల్ చేశారు. దువ్వాడపై ధర్మాన సోదరులు దాడి చేయబోతున్నారని తెలిపారు. త్వరలో నర్సన్నపేట లేదా నిమ్మాడ దగ్గర దువ్వాడపై దాడి చేయాలని ధర్మాన సోదరులు వ్యూహం రచించినట్లు మాధురికి అప్పన్న చెబుతున్న ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందిఈ నేపథ్యంలో గత అర్ధరాత్రి దువ్వాడ శ్రీనివాస్ నేషనల్ హైవేపై హల్‌చల్ చేశారు. తనపై కుట్ర జరుగుతోందని అన్నారు. ధర్మాన సోదరులు తనను అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని.. ఇందుకోసం అల్లరి మూకలు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. తనను చంపడానికి ఎవడొస్తాడో రండి అంటూ నేషనల్ హైవేపై నిలబడి దువ్వాడ సవాల్ విసిరారు. తనకు ఏం జరిగినా ధర్మాన సోదరులదే బాధ్యత అని అన్నారు. ఈ వ్యహారంపై నేడు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తామని దువ్వాడ చెప్పారు. ప్రస్తుతం దువ్వాడ సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది.



# కత్తి తీస్తే కటకటాలకే గుర్తుపెట్టుకోండి వైసీపీకి హోంమంత్రి హెచ్చరిక

**అమరావతి, డిసెంబర్ 27:** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సంద ర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ మూకా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల



మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఫైర్ అయ్యారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

# తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదాపై మంత్రి నారాయణ క్లారిటీ



**అమరావతి,డిసెంబరు 27 :** తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు మంత్రి నారాయణ. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారాయణ. ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్‌లో 42మంది మార్పులు కోరారని తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్ మార్చుకోవాలనుకునే అన్నదాతలు దరఖాస్తు చేసుకుంటే వాటిని మారుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# రెచ్చిపోతున్న వైసీపీ శ్రేణులపై పోలీసుల ఉక్కుపాదం

**అమరావతి,డిసెంబరు 27 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు వికృత చేష్టలు, అరాచకాలకు పాల్పడ్డారు. ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసేలా జగన్ బర్త్ డేను వైసీపీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గర్భిణిని కాలితో తన్ని అరాచకం సృష్టించారు వైసీపీ కార్యకర్తలు. బహిరంగ ప్రదేశాల్లో వేట కొడవళ్లను ప్రదర్శిస్తూ జంతు బలి చేసి జగన్ చిత్రపటాలకు రక్తాభిషేకం చేశారు. బహిరంగంగా జంతు బలి చేసి ప్రజలను భయభ్రాంతులకు వైసీపీ కేడర్ గురి చేశారు. 'నువ్వు సృష్టించే విధ్వంసం చూడాలని ఉంది జగనన్నా' అంటూ కత్తులతో కూడిన ఆయన చిత్రాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నానా హంగామా సృష్టించారు. వైసీపీ నేతలు సృష్టించిన ఈ అరాచకంపై వివిధ పోలీస్ స్టేషన్లల్లో ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులతో వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. బహిరంగ ప్రదేశాల్లో కత్తుల ప్రదర్శన, జంతు బలి చేసి రక్తాభిషేకాలు చేసిన వారిపై కేసులు నమోదు చేశారు. బాణసంచా శబ్దాలతో తనకు ఇబ్బందిగా ఉందని చెప్పిన సంధ్యారాణి అనే గర్భిణిని కాలితో మానవత్వం లేకుండా వైసీపీ



కార్యకర్త అజయ్ దేవా తన్ని భయాందోళనలకు గురిచేశాడు. ఆయనను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో ట్రీట్‌మెంట్ ఇచ్చారు పోలీసులు. కల్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాల్లో గొర్రెల తలను నరికి, రక్తంతో జగన్ ఫ్లెక్సీకి అభిషేకం చేశారు వైసీపీ కార్యకర్తలు. రాప్తాడు నియోజకవర్గంలో జగన్ ఫ్లెక్సీకి గొర్రెను బలిచ్చి వేడుకలు నిర్వహించారు. గొర్రె రక్తంతో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ఫ్లెక్సీపై చల్లి వైసీపీ కార్యకర్తలు భయాందోళనకు గురిచేశారు. ఈ ఘటనలో ఓ వైసీపీ సర్పంచ్‌తో సహా 13మందిపై కేసు నమోదు చేశారు. పలువురిని అదుపులోకి తీసుకుని విచారించారు పోలీసులు. పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాల్లోనూ అదే తంతుగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి భయాందోళనలకు గురిచేశారు. గోపాలపురంలోనూ వివాదస్పద వ్యాఖ్యలతో జగన్ చిత్రంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీని తొలగించి కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ తరహా వ్యవహారాలపైవైసీపీ శ్రేణులపై కఠిన చర్యలకు ఏపీ పోలీస్ శాఖ సిద్ధమవుతోంది.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
ఆదివారం, డిసెంబర్ 28, 2025


# బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై దిగ్విజయ్ ప్రశంసలు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్ సింగ్ చేసిన సోషల్ మీడియా పోస్ట్ హస్తం పార్టీకి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టి ంది. ప్రధాని నరేంద్ర మోదీ పాత ఫొటోను షేర్ చేస్తూ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత బలాన్ని ఆయన ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతున్న సమయంలోనే దిగ్విజయ్ సింగ్ ఈ పోస్ట్ చేయడం మరింత ప్రాధాన్యతను సంతరిం చుకొన్నది. అసలేం జరిగిందికాంగ్రెస్ సీనియర్ నేత అయిన దిగ్విజయ్ సింగ్ 1990ల నాటి ఓ అరుదైన ఫొటోను సోషల్? మీడియాలో పోస్టు చేశారు. అందులో బీజేపీ దిగ్గజం ఎల్?కే అద్వాణి కుర్చీలో కూర్చొని ఉండ గా, ఆయన పాదాల చెంతలో నేలపై ఒక సామాన్య కార్యకర్తలా (నేటి ప్రధాని) నరేంద్ర మోదీ కూర్చొన్నారు. ఆ చిత్రం కింద దిగ్విజయ్ సింగ్ ఓ ఆసక్తికరమైన విషయం చెప్పారు. "ఒక సమా న్య ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్, జన్‌సంఘ్/బీజేపీ కార్యకర్త–? నేల మీద కూర్చునే స్థాయి నుంచి దేశ ప్రధాని స్థాయికి ఎదిగారంటే, అది ఆ సంస్థ క్రమశిక్షణకు, బలానికి నిదర్శనం" అని అన్నారు.అధిష్టానమే టార్గెట్'దిగ్విజయ్ పెట్టిన ఈ పోస్టును కేవలం ఒక ప్రశంసగా మాత్రమే చూడలేం. ఎందుకంటే ఆయన ఈ ట్వీట్?ను నేరుగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీలకు ట్యాగ్ చేశారు. అంటే ఆయన నేరుగా అధిష్టానాన్నే టార్గెట్ చేశారు. బీజేపీలా కాంగ్రెస్? సంస్థాగతంగా బలంగా లేదని సూటిగానే చెప్పారు. కాంగ్రెస్?లో కింది స్థాయి కార్యకర్తలకు గుర్తింపు లేదని, పార్టీలో సంస్థాగత లోపాలు ఉన్నాయని ఆయన పరోక్షంగా చురకలు అంటించారు' అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాహుల్ గాంధీని ఒప్పిం చడం కష్టం!తాను పెట్టిన ఈ పోస్టు గురించి తీవ్రస్థాయిలో దుమా రం చెలరేగిన నేపథ్యంలో దిగ్విజయ్ సింగ్ తాజాగా దీనిపై స్పంది ంచారు. "నేను కేవలం ఆర్ఎస్ఎస్, బీజేపీల సంస్థాగత నిర్మాణం గురించి మాత్రమే చెప్పాను. బీజేపీ భావజాలాన్ని ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటాను" అని స్పష్టం చేశారు.కానీ ఇక్కడే ఒక విషయాన్ని గమనించాలి. ఆయన రాహుల్?ను పరోక్షంగా హెచ్చరించడం ఇదే మొదటిసారి కాదు. ఓ వారం క్రితం ఆయన రాహుల్? గాంధీని ఉద్దేశిస్తూ, "మిమ్మల్ని ఒప్పించడం అంత సులభం కాదు. కానీ మన కాంగ్రెస్ పార్టీలో కచ్చితంగా అధికార వికేంద్రీకరణ జరగాలి" అని అన్నారు. ఇది కూడా పార్టీలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. పోస్టును ఆసరాగా చేసుకుని బీజేపీ రాహుల్ గాంధీపై, కాంగ్రెస్ పార్టీపై సెటైర్లు వేసింది. "కాంగ్రెస్?లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని, ఒకే కుటుంబం చేతిలో ఆ పార్టీ బందీ అయ్యిందని దిగ్విజయ్ సింగ్ మాటలే నిరూపిస్తున్నాయి. మరి ఆయన వేసిన ట్రూత్ బాంబుపై రాహుల్ గాంధీ స్పందించగలరా" అని బీజేపీ ప్రతినిధి సీఆర్? కేశవన్? ఎద్దేవా చేశారు.మొత్తంగా చూసుకుంటే, ఓ వైపు కేరళకు చెందిన పార్టీ సీనియర్ నేత శశిథరూర్? పలు సందర్భాల్లో ప్రధాని మోదీని ప్రశంసించడం కాంగ్రెస్?కు పెద్దతలనొప్పిగా మారింది. కాగా ఇప్పుడు దిగ్విజయ్ సింగ్ లాంటి సీనియర్లు బాహాటంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తి వెళ్లగక్కడం, ఆ పార్టీని తీవ్ర ఇరకాటంలోకి నెట్టేసింది. మరి దీనిపై రాహుల్?, ప్రియాంక గాంధీలు ఎలా స్పందిస్తారో చూడాలి. అయితే పార్టీలో సంస్కరణలు కావాలంటూ ఆయన రాసిన లేఖను పాజిటివ్?గా తీసుకుంటే, అది ఆ పార్టీకే లాభం చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం



**న్యూఢిల్లీ డిసెంబర్ 27:** న్యూఢిల్లీ లోని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో (శనివారం) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభమైంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి హాజరైన ఇతర కాంగ్రెస్ ప్రముఖుల్లో.. హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సీనియర్ నేత హరీష్ రావత్, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షిద్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఎంపీ శశి థరూర్ ఇతరులు ఉన్నారు. చండీగఢ్ ఎంపీ మనీష్ తివారీ ఈ సమావేశానికి గైర్హాజరు కావడం విశేషం.ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి, కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు (డిప్యూటీ సీఎం డీకే శివకు మార్కు ఆహ్వానం లేకపోవడం), శశి థరూర్ ఇటీవలి కాంగ్రెస్ కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వంటి అంశాల నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతోంది. అజెండా వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. బీజేపీ నుంచి విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# హిందువులు ఏకమవ్వకపోతే బంగ్లాలో అదే పరిస్థితి



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్ లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న దాడులు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఈ ఘటనలకు నిరసనగా బీజేపీ శ్రేణులు బంగాల్ లోని సిలిగురిలో కాగడాల ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేత అనితా మహతో మాట్లాడుతూ, "హిందువులు ఏకమవకపోతే ఇలాంటి హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉంటాయి. బంగ్లాదేశ్‌లో సనాతన హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలు బాధాకరమైనవి. మతం కోసం కూడా మనం జీవనాధారాల కోసం పోరాడినట్లే పోరాడాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించారు.దాడులు ఆపాలని డిమాండ్ బంగ్లాదేశ్‌లో ఇటీవల ఇద్దరు హిందువులు మూక దాడి, హత్యకు గురికావడం భారత రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బంగాల్?తో పాటు అసోం రాష్ట్రాల్లోనూ ఆందోళనలు జరిగాయి. కోల్‌కతా వీధుల్లో శుక్రవారం పెద్ద సంఖ్యలో నిరసనకారులు, ముఖ్యంగా కాషాయ దుస్తులు ధరించిన హిందూ కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు. మైనారిటీలపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై కొనసాగుతున్న హింసపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విదేశాంగ మంత్రిత్వ శాఖ (%వీజూూ%) ప్రతినిధి రంధీర్ జైస్వాల్, "బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు వంటి మైనారిటీలు ఎదుర్కొంటున్న నిరంతర శత్రుత్వం మాకు తీవ్రంగా కలవరపెడుతోంది. మైమెన్సింగ్‌లో ఇటీవల ఓ హిందూ యువకుడి హత్యను మేం ఖండిస్తున్నాం. ఈ నేరానికి పాల్పడినవారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.పౌర యుద్ధంలాంటి పరిస్థితులుఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ మంత్రి జయవీర్ సింగ్ కూడా స్పందించారు. "బంగ్లాదేశ్‌లో అధికార మార్పు తర్వాత అక్కడ పరిస్థితులు పౌరయుద్ధంలా తయారయ్యాయి. ముఖ్యంగా హిందూ సమాజమే ఎక్కువగా లక్ష్యంగా మారుతోంది. వారి ఆస్తులను తగలబెడుతున్నారు. ఇది తీవ్ర ఆందోళనకరమైన విషయం. ఈ అంశంపై దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. భారత్ ఈ పరిస్థితిని సహించదు" అని ఆయన వ్యాఖ్యానించారు.మైనారిటీల రక్షణ అక్కడి ప్రభుత్వ బాధ్యతే మరోవైపు, బీజేపీ నేత షాజియా ఇల్మీ కూడా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసను తీవ్రంగా ఖండించారు. "అతివాదులు హిందువులను హత్యలు చేయడం, లించింగ్‌కు పాల్పడటం తాత్కాలిక ప్రభుత్వ నాయకత్వం కళ్లముందే లేదా వారి ప్రోత్సాహంతోనే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది అత్యంత దురదృష్టకరం. ఏ నాగరిక సమాజంలోనూ ఇది ఆమోదయోగ్యం కాదు" అని ఆమె అన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీల రక్షణ అక్కడి ప్రభుత్వ బాధ్యతేనని, ఈ విషయంలో మానవ హక్కుల సంస్థలు, ప్రతిపక్షాలు ఎంపిక చేసిన విధంగా స్పందించకూడదని ఆమె సూచించారు.నిర్ధరించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వానిదే!కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశంపై స్పందించింది. కాంగ్రెస్ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ, "బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రతను నిర్ధరించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వానిదే. ఈ సమస్యను సంభాషణల ద్వారా పరిష్కరించాలి. విదేశాంగ మంత్రి, ప్రధాని మోదీ వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత హరీశ్ రావత్ మాట్లాడుతూ, "ప్రపంచంలోని అన్ని నాగరిక దేశాలు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసను ఖండిస్తున్నాయి. ఈ అంశంపై మన హైకమిషన్లు, రాయబార కార్యాలయాల ద్వారా అంతర్జాతీయంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి" అని అన్నారు. బంగ్లాదేశ్?లోని జరుగుతున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తోంది. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను కోరుతోంది.

# న్యూఇయర్ వేడుకల ముందు భారీ ఆపరేషన్
## 350 మంది అరెస్ట్, 40 ఆయుధాలు స్వాధీనం



**ఢిల్లీ డిసెంబర్ 27:** ఢిల్లీలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రత కోసం ఢిల్లీ పోలీసులు 'ఆపరేషన్ ఆఘాత్' పేరుతో నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. నేడు (డిసెంబర్ 27) ప్రకటించిన ఈ ఆపరేషన్‌లో దక్షిణ ఈశాన్య జిల్లాలోని హాట్‌స్పాట్‌లపై రాత్రివేళ దాడులు చేశారు.ప్రధాన వివరాలు:350 మంది నేరస్థులు అరెస్ట్.40కు పైగా ఆయుధాలు స్వాధీనం.డ్రగ్స్ లాట్లు, అక్రమ మద్యం, లక్షల రూపాయల నగదు జప్తు.సుమారు 1,000 మంది అనుమానితులను విచారణకు పిలిచిన అధికారులు.ఈ ఆపరేషన్ నగరంలో ఆర్గనైజ్డ్ క్రైమ్ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం, వారి నేర కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా జరిగింది. ఈ దాడులు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయని సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరిగేందుకు ఢిల్లీ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# ఢిల్లీ పేలుడులో 40 కిలోల పేలుడు పదార్థాన్ని ఉపయోగించారు



**ఢిల్లీ :** ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటన గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఈ బ్లాస్ట్ కోసం నిందితులు 40 కిలోల పేలుడు పదార్థాన్ని ఉపయోగించారని వెల్లడించారు. శుక్రవారం ఢిల్లీలో ఎన్ఐఏ నిర్వహించిన యాంటీ టెర్రరిజం కాన్ఫరెన్స్–2025ను ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.వ్యవస్థీకృత నేరాలపై 360 డిగ్రీల దాడి : అమిత్ షాఎన్ఐఏ నిర్వహించిన యాంటీ టెర్రరిజం కాన్ఫరెన్స్–2025లో పాల్గొన్నారు అమిత్ షా. ఈ క్రమంలో ఎన్ఐఏకు చెందిన ఆర్గనైజ్డ్ క్రైమ్ నెట్ వర్క్ డేటాబేస్, ఆయుధాల డేటాబేస్, క్రైమ్ మాన్యువల్ ను ఆయన ఆవిష్కరించారు. వ్యవస్థీకృత నేరాలపై 360 డిగ్రీల దాడిని ప్రారంభించడానికి కొత్త ప్రణాళికను తీసుకురానున్నామని తెలిపారు. ఈ డేటాబేస్?లు జీరో టెర్రర్ పాలసీ తాలుక ప్రధాన ఆస్తిగా ఏర్పడతాయని స్పష్టం చేశారు. ఈ డేటాబేస్?లను దేశవ్యాప్తంగా చట్ట అమలు సంస్థలు ఉపయోగించుకోవాలని అన్నారు. యాంటీ టెర్రరిజం కాన్ఫరెన్స్–2025లో దేశవ్యాప్తంగా ఉన్న పోలీసు ఉన్నతాధికారులు, కేంద్ర సంస్థల అధికారులు హాజరయ్యారు. ఈ క్రమంలో వ్యవస్థీకృత నేరస్థులు, ఉగ్రవాదుల మధ్య సంబంధాలను అమిత్ షా హైలైట్ చేశారు."వ్యవస్థీకృత నేర నెట్?వర్క్?లు మొదట్లో విమోచన, దోపిడీ కోసం పనిచేస్తాయి. కానీ వారి నాయకులు విదేశాలకు పారిపోయి అక్కడ స్థిరప డినప్పుడు ఆటోమేటిక్‌గా ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఏర్పరుచుకుంటారు. దోపిడీ ద్వారా వచ్చే ఆదాయాన్ని దేశంలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడానికి ఉపయోగిస్తారు. ప్రతి రాష్ట్రం ఎన్ఐఏ, సీబీఐ మార్గదర్శకత్వంలో, ఐబీ సహకారంతో ఈ డేటాబేస్?లను ఉపయోగించుకోవాలి. వీటి ద్వారా వారి అధికార పరిధిలో ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి" అని అమిత్ షా తెలిపారు."హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎన్ఐఏ, ఐబీ సాంకేతికత, డేటా కోసం సజావుగా జాతీయ స్థాయి ఫ్రేమ్ వర్క్?ను అభివృద్ధి చేయడానికి చర్చలు జరపాలి. దానిని బలోపేతం చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇవ్వాలి. ఉగ్రవాదులు, నేరస్థుల డేటాబేస్?ను జీరో టెర్రర్ విధానంలో ఒక ప్రధాన ఆస్తిగా మార్చాలి. పోలీస్ డైరెక్టర్ జనరల్?లు డేటాబేస్ ఫ్రేమ్ వర్క్?ను అమలు చేస్తారని నేను ఆశిస్తున్నాను. రాబోయే రోజుల్లో, వ్యవస్థీకృత నేరాలపై 360 డిగ్రీల దాడిని ప్రారంభించడానికి ఒక ప్రణాళికను తీసుకువస్తున్నాం. డీజీపీల సదస్సు, భద్రతా వ్యూహ సదస్సు, ఉగ్రవాద నిరోధక సదస్సుల మధ్య సమన్వయం, సహకారం, సమాచార మార్పిడిలో ఒక కొత్త స్టాండర్డ్ అభివృద్ధి చెందింది. ఈ నాలుగు స్తంభాలను మనం విడివిడిగా చూడలేం. వీటన్నింటిలోనూ ఒక సాధారణ సూత్రంగా ఉగ్రవాద నిరోధక సదస్సు కొనసాగుతోంది."–అమిత్ షా, కేంద్ర హోం మంత్రిపహల్గాం ఉగ్రవాద దాడికి ప్లాన్ చేసిన వారిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శిక్షించామని అమిత్ షా తెలిపారు. 'ఆపరేషన్ మహాదేవ్' ద్వారా ఉగ్రదాడికి పాల్పడినవారిని భారత భద్రతా దళాలు తరిమికొట్టాయని స్పష్టం చేశారు. ఇది ఉగ్రవాదానికి నిర్ణయాత్మక ప్రతిస్పందన అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్ లో మత సామరస్యాన్ని దెబ్బతీసి, అభివృద్ధిని అడ్డుకునేందుకు ఆ దాడి చేశారని ఆరోపించారు.

# కర్ణాటకలో 200కు పైగా ఇళ్లు కూల్చివేత



**బెంగళూరు:** కర్ణాటకలో 200కుపైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో సుమారు 400 ముస్లిం కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఉత్తరాది రాష్ట్రాల బుల్డోజర్ చర్యను ఇక్కడ అమలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. డిసెంబర్ 22న తెల్లవారుజామున 4 గంటల సమయంలో బెంగళూరు శివారు కోగిలు గ్రామంలోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్‌లోని సుమారు 200కు పైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలు వినియోగించారు. 150 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ స్కూల్‌కు ఆనుకుని ఉన్న సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.కాగా, వందల సంఖ్యలో ఇళ్లను కూల్చివేయడంతో సుమారు 400కు పైగా కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వీరిలో ఎక్కువగా ముస్లిం కుటుంబాలే ఉన్నాయి. తమకు ముందస్తు నోటీసు అందలేదని, పోలీసులు బలవంతంగా తమను ఖాళీ చేయించి ఇళ్లను కూల్చివేశారని నివాసితులు ఆరోపించారు. తీవ్ర చలికాలంలో వృద్ధులు, పిల్లలతో పాటు వందలాది మంది తాత్కాలిక గుడారాల కింద తలదాచుకుంటున్నట్లు వాపోయారు.మరోవైపు ఇళ్ల కూల్చివేతల నేపథ్యంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో అమలు చేస్తున్న బుల్డోజర్ రాజ్యాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. కేరళ సీఎం పినరయి విజయన్ దీనిపై సీరియస్‌గా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ 'మైనారిటీ వ్యతిరేక' రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు.

# 2027 నాటికి 40 శాతానికి బంగ్లాదేశ్ ముస్లింలు



**అసోం:** జనాభాలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని ఆ రాష్ట్ర సీఎం హిమంత బిస్వ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా నిష్పత్తిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 2027లో జనాభా లెక్కల నాటికి రాష్ట్రంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లింల జనాభా ఏకంగా 40 శాతానికి చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏళ్ల తరబడి అనుసరించిన 'బుజ్జగింపు రాజకీయాల' వల్లే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు వచ్చాయని మండిపడ్డారు. గువాహటిలోని శ్రీమంత శంకరదేవ కళాక్షేత్రంలో శనివారం జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సీఎం మాట్లాడారు.2011 జనగణన నాటికి అసోంలో ముస్లింల జనాభా సుమారు 34 శాతంగా ఉందని, అందులో సుమారు 3 శాతం మంది స్థానిక అస్సామీ ముస్లింలను మినహాయిస్తే, బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా దాదాపు 31 శాతంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గత జనగణనల నివేదికలను పరిశీలిస్తే అసోంలో ముస్లిం జనాభా సగటున 4 శాతం చొప్పున పెరుగుతోందన్నారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, 2027లో జగనణన నాటికి బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా సుమారు 40 శాతానికి చేరవచ్చని అంచనా వేశారు.నాగరికతకు ముప్పుఅసోంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లిం జనాభా పెరగడం అనేది ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, నాగరికతకు సంబంధించిన సమస్య అని హిమంత స్పష్టం చేశారు. "మన సమాజాన్ని బలహీనపరిచేందుకు జరుగుతున్న కుట్ర ఇది. కాంగ్రెస్ పార్టీ అనుసరించిన బుజ్జగింపు విధానాల వల్ల దాదాపు 1.5 కోట్ల మందితో కూడిన ఒక 'కొత్త నాగరికత' (న్యూ సివిలిసాటిన్) క్రమంగా తయారైంది. ఇది అసోం సామాజిక, సాంస్కృతిక అస్థిత్వానికే ముప్పుగా పరిణమిస్తోంది. ఈ పరిణామాలు రాష్ట్ర భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.శంకర్–అజాన్ సంస్కృతి లేదుఅసోం సాంస్కృతిక వారసత్వంపైనా సీఎం హిమంత స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఆయన తప్పుబట్టారు. "అసోంలో కేవలం శంకర్ దేవ్, మాధవ్ దేవ్ (ప్రముఖ వైష్ణవ గురువులు) వారసత్వం మాత్రమే ఉంది. ఇక్కడ 'శంకర్–అజాన్' (హిందూ–ముస్లిం మిశ్రమ సంస్కృతి) అనే భావన లేదు" అని తేల్చి చెప్పారు. చరిత్రలో అజాన్ ఫకీర్ ఉన్నప్పటికీ, ఆయన సేవలను ఆ కోణంలోనే చూడాలని సూచించారు. దాన్ని అసోం వ్యాఖ్యానించారు.మొఘలులను ఓడించిన గొప్ప యోధుడు లచిత్ బోర్ఫుకాన్ గురించి కూడా సీఎం ప్రస్తావించారు. "లచిత్ బోర్ఫుకాన్ వారసత్వానికి సంబంధం లేని వ్యక్తులను ఆపాదించి మన పోరాటాన్ని బలహీనపరచకూడదు. మొఘలులను తరిమికొట్టిన ఏకైక వీరుడిగా లచిత్‌ను మనం చూడాలి" అని పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరించి, అనవసరమైన పాత్రలను ఇరికించే ప్రయత్నాలను ఆయన ఖండించారు. మొత్తానికి జనాభా మార్పులు, కాంగ్రెస్ విధానాలపై అసోం సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు.అసోం అసెంబ్లీ ఎన్నికల వేళ హిమంత బిస్వ శర్మ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అసోంలో జనాభా మార్పులపై ఆయన కొత్త చర్చకు దారితీశారు. రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక%–%సాంస్కృతిక అంశాలు మరోసారి కేంద్రబిందువుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఇరుకున పెట్టేందుకు ఈ అంశాలను ప్రచారాస్త్రాలు హిమంత బిస్వ శర్మ ఎంచుకునే అవకాశాలు ఉన్నట్లు తలుస్తోంది.

# బహిష్కృత నేత నుంచి హత్య బెదిరింపులు




**పాట్నా:** బీహార్‌కు చెందిన జనశక్తి జనతాదళ్ (జేజేడీ) చీఫ్ తేజ్ ప్రతాప్ యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్టీ బహిష్కరించిన నేత నుంచి తనకు హత్య బెదిరింపులు వస్తున్నాయని ఆరోపించారు. తనకు భద్రత పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడైన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీతో పాటు కుటుంబం నుంచి వెలివేశారు. ఈ నేపథ్యంలో జేజేడీ పార్టీ ఏర్పాటు చేసిన ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో మహువా స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.కాగా, జేజేడీ జాతీయ ప్రతినిధిగా రేణును నియమించినట్లు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. అయితే పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆయన పనిచేస్తున్నట్లు విమర్శించారు. ఉద్యోగాలు, ఇతర హామీలతో పార్టీ కార్యకర్తలు, ఇతరుల నుంచి ఆయన డబ్బులు తీసుకున్నట్లు ఆరోపించారు.మరోవైపు ఈ ఆరోపణల నేపథ్యంలో డిసెంబర్ 14న రేణును పార్టీ నుంచి బహిష్కరించినట్లు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియాలో తనను దుర్భాషలాడడంతోపాటు చంపుతానని బెదిరిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అలాగే తనకు భద్రత పెంచాలని ప్రభుత్వాన్ని తేజ్ ప్రతాప్ కోరారు. డిప్యూటీ సీఎం, హోంమంత్రి సామ్రాట్ చౌదరికి లేఖ రాశారు. దీనిని ఆయన ధృవీకరించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

ఆదివారం, డిసెంబర్ 28, 2025
TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# హిందువులు లక్ష్యంగా బంగ్లాలో దాడులు !

బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమర్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్షా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు.

అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది. శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు. విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హడీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హడీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ



చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళులర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు. మొత్తంగా బంగ్లను ఇలాగే వదిలేస్తే దారుణాలు పెరుగుతాయని గుర్తించాలి.

# నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

**• వీసా దరఖాస్తుదారులకు**

**అమెరికన్ ఎంబసీ హెచ్చరిక**

**న్యూఢిల్లీ,డిసెంబర్27:** మిడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ పక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక పక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం




చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# తిరుమలలో వైకుంఠ ఏర్పాట్లు పూర్తి



**- టోకెన్ ఉన్నవారికి మాత్రమే దర్శనాలు**

**తిరుపతి,డిసెంబర్27:** తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేపట్టారు. టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అంటూ టిటిడి ప్రకటన చేసింది. శ్రీవాణజ టిక్కెట్లను రద్దు చేశారు. జనవరి రెండు వరకు అంటే 30 నుంచి 2 వరకు కేవలం టోకెన్ దర్శాలు మాత్రమే ఉంటాయి. ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న తెలిసిందే. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ...ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే



**పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు**

**కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్27:** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్‌ను తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు . ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభవాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నందున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించిందన్నారు. ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాదన్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సాయంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు. పాక్‌తో రక్షణ ఒప్పందానికి బంగ్లా చేస్తున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ.. భారత్ మాకు శత్రువు అనే అభిప్రాయాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో పెరుగుతున్న భారత వ్యతిరేకతపై ఆయన మాట్లాడుతూ.. బంగ్లాలో స్థిరమైన, శాంతియుత వాతావరణం మనకు చాలా కీలకమన్నారు. ఈశాన్య రాష్ట్రాలను భారత్ నుంచి విడదీస్తామంటూ వస్తోన్న హెచ్చరికలపై ఆందోళన వ్యక్తం చేశారు.

# విశాఖలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం



**30 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహణ**

**విశాఖపట్టణం,డిసెంబర్27:** విశాఖ మహా నగరంలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వర రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు 17 వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరుసగా ఈ ఏడాది కూడా స్మార్ట్ సిటీ విశాఖలో గిరిజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. యూత్ హాస్టల్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి 200 మంది గిరిజన యువతీ యువకులు సమ్మేళనంలో పాల్గొంటారని అన్నారు. స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయడం, గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఇక్కడ వారికి చాటి చెప్పడమే ఈ సమ్మేళనం లక్ష్యమన్నారు. ఈ పర్యటనలో ఆదివాసీ యువతీ యువకులు ప్రభుత్వ పారిశ్రామిక ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారని చెప్పారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి కూడా తెలియజేయునున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో నాలుగు రాష్ట్రాల గిరిజన యువతీ యువకులు ఆయా ప్రాంతాల కళారూపాలను ప్రదర్శిస్తారని అన్నారు. దేశ పురోగతిలో గిరిజనులను భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ సమ్మేళనం ఎంతగానో దోహద పడుతుందని డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో నేరయోభారత్ రిసోర్స్ పర్సన్ ఎన్ నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


# మోసపోయిన సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్



సోషల్ మీడియా వేదికగా జరుగతున్న ఆన్?లైన్ మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. దుండగులు ఆఖరికి భావోద్వేగాలను ఆయుధంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. ఈ స్కామ్?లో చిక్కుకుంటున్న వారిలో అన్ని వర్గాలు వారు ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ కూడా చేరారు. ఆయన ఆన్?లైన్ మోసానికి గురికావడం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. మానవత్వంతో ఆయన చేసిన సహాయం దుర్వినియోగం కావడం పట్ల నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనే ప్రొఫైల్? పేరుతో ఓ వ్యక్తి వృద్ధురాలి ఫొటోను పోస్ట్? చేశాడు. తన తల్లి చనిపోయినట్లుగా ఆ పోస్ట్?లో పేర్కొన్నాడు. ఆమెనే వారి కుటుంబాన్ని చూసుకునేదని బాధను ప్రదర్శించాడు. తన తండ్రి కుటుంబాన్ని వదిలేసి వెళ్లినట్టు అందులో రాసుకొచ్చాడు. తల్లి అంతక్రియలు చేయడానికి డబ్బు లేదని, ఆర్థిక సాయం చేయాలంటూ జీవీ?ని వేడుకున్నాడు. అమ్మ పేరును వాడి హృదయాన్ని కదిలించేలా అడిగే సరికి జీవీ కరిగిపోయారు. ఆపదలో ఉన్నవారికి ఇది వరకు చాలా సందర్భాల్లో జి.వి. ప్రకాష్ సాయం చేశారు. 'అమ్మ' సెంటిమెంట్?తో ఆ పోస్టుకు స్పందించిన జీ.వి.ప్రకాశ్ కుమార్ ఇది నిజమా? కాదా? అని నిర్ధారించుకోకుండానే రూ.20,000ను ఆ వ్యక్తికి ఆన్?లైన్ ద్వారా పంపించారు. మనీ పంపినట్లు స్క్రీన్? షాట్?ను జి.వి. ప్రకాష్ అపరిచత వ్యక్తి పోస్టుకు రిప్లే ఇచ్చారు.ఫొటోను డీకోడ్? చేసిన నెటిజన్లుజి.వి. ప్రకాష్ షేర్ చేసిన స్క్రీన్ షాట్?ను చూసిన ఆయన అభిమానులు, నెటిజన్లు గమనించారు. అనంతరం అపరిచిత వ్యక్తి పోస్టు చేసిన వృద్ధురాలి మృతదేహం ఫొటోను డీకోడ్? చేసి జరిగిన మోసాన్ని అందరికి తెలిసేలా చేశారు. సోషల్ మీడియాలో యాక్టీవ్?గా ఉండే నెటిజన్లు, ఆయన అభిమానులు ఆ మృతదేహం ఫొటో ఫేక్ అని తేల్చారు. గూగుల్? ద్వారా సెర్చ్? చేస్తే ఆ ఫొటో ఎన్నో ఏళ్ల క్రితం నాటిదని తేలింది. ఈ ఎక్స్ ఖాతా కూడా కేవలం డబ్బులు వసూలు చేయడానికే సృష్టించిన తప్పుడు అకౌంట్ అని జి.వి. ప్రకాష్‌ను అప్రమత్తం చేశారు. అయితే ఈ మోసపోయిన ఘటనపై ఇప్పటివరకు జీ.వి. ప్రకాశ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.ఇదిలా ఉండగా, సాయం కావాలని అడగ్గానే స్పందించిన ప్రకాశ్?ని నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తి మరోసారి రియల్? హీరోను చేస్తున్నారు. కొందరు చేసే ఇలాంటి మోసాల వల్ల నిజంగా డబ్బు అవసరమైనవారు బాధపడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇలాంటివి జరిగితే ఎవరు కూడా అత్యవసర సమయంలో సహాయం చేయడానికి ముందుకు రారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సోషల్? మీడియాలో సాయం కావాలంటూ అడిగిన వారికి మానవతా దృక్పథంతో ముందుడే జీవీనే మోసం చేయడం సరైనది కాదంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈ మోసాన్ని వ్యక్తిని వదిలి పెట్టకుండా, ఆ వ్యక్తిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు తమిళనాడు పోలీసులను కోరుతున్నారు.

# ఆ కారణం వల్లే నా సినిమాలు లేట్ అవుతాయి



: టాలీవుడ్ యంగ్? హీరో నవీన్ పొలిశెట్టి అంటేనే ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతిరత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' వంటి వరుస విజయాలతో ఆయన ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరయ్యారు. అయితే ఆయన మొదట్నుంచీ బ్యాక్ టు బ్యాక్ కాకుండా కాస్త నెమ్మదిగా సినిమాలు చేస్తున్నారు. అలా నెమ్మదిగా సినిమాలు చేయడానికి ఎందుకు అంత సమయం తీసుకుంటారనే డౌట్ చాలా మందికి ఉంది. దీనికి నవీన్ తాజాగా సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం తన కొత్త సినిమా 'అనగనగా ఒక రాజు' సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్నారు. ఈ ఈవెంట్?లో 'రాజు గారి పెళ్లి రో' అనే పాటను విడుదల చేశారు. ఆనంతరం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తాను సినిమాలు ఆలస్యంగా చేయడం వెనుక ఉన్న కారణాన్ని చెప్పారు.రూ. 400 టికెట్ విలువ నాకు తెలుసుతాను కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న పరిస్థితులను నవీన్ గుర్తు చేసుకున్నారు. "నా సినిమాలు టైమ్ తీసుకోవచ్చు. కానీ దానికి ఒక సింపుల్ రీజన్ ఉంది. నేను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పరిస్థితి వేరుగా ఉండేది. అప్పుడు నా ఫ్రెండ్ ఎవరైనా సినిమాకి వెళ్దాం అని అడిగితే, టికెట్ ధర రూ. 400 రూపాయలు అని తెలిస్తే భయపడేవాడిని. ఆ సినిమా బాగోలేకపోతే నా డబ్బులు వృథా అవుతాయని అనిపించేది. అందుకే, 'ఆ సినిమా నేను ఆల్రెడీ చూశాను, బాగాలేదు' అని ఫ్రెండ్స్‌కు అబద్ధాలు చెప్పి తప్పించుకునేవాడిని. ఎందుకంటే ఆ రూ.400 నాకు చాలా విలువైనవి" అని నవీన్ ఎమోషనల్ అయ్యారు.అది మీ కష్టార్జితం, బ్లాక్ మనీ కాదుప్రేక్షకులు సినిమాపై పెట్టే ఖర్చు గురించి నవీన్ గొప్పగా వివరించారు. "ఒక ఫ్యామిలీ సినిమాకు వస్తే కనీసం రూ.2000 ఖర్చు అవుతుంది. పైగా ట్రాఫిక్‌లో వచ్చి, రెండున్నర గంటల సమయాన్ని కేటాయిస్తారు. ఆడియన్స్ పెట్టేది బ్లాక్ మనీ కాదు. అది వాళ్ళ కష్టార్జితం. మధ్యతరగతి తల్లిదండ్రులు, విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, బ్యాంకర్లు ఇలా అందరూ కష్టపడి సంపాదించిన జీతాల నుంచి మాకు కొంత ఇస్తున్నారు. అందుకే మీ ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని నేను కోరుకుంటాను. మీరు పెట్టే ఖర్చుకు న్యాయం జరిగేలా, ప్రతి సీన్ అద్భుతంగా రావడానికే నేను ఎక్కువ టైమ్ తీసుకుంటాను" అని స్పష్టం చేశారు.హిట్లు ఇచ్చింది మీరే!తన కెరీర్ విజయాలన్నీ ప్రేక్షకుల వల్లే సాధ్యమయ్యాయని నవీన్ పేర్కొన్నారు. "నన్ను 'ఏజెంట్'ని చేసింది మీరే. 'జాతిరత్నాలు'గా మార్చింది మీరే. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'ని గెలిపించింది మీరే. నా కెరీర్‌లో ఫ్లాప్స్ ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. ఎందుకంటే మీరంతా అంతగా నన్ను ఓన్ చేసుకున్నారు. మీరు నాపై చూపించిన ప్రేమకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడానికే ఈ గ్యాప్ తీసుకున్నాను" అని తెలిపారు.సంక్రాంతికి 'రాజు' వస్తున్నాడు

'అనగనగా ఒక రాజు' సంక్రాంతికి వస్తుందని చెప్పారు. "మీ ప్రేమను రెట్టింపు చేసి తిరిగి ఇవ్వడానికే 'అనగనగా ఒక రాజు' సినిమా చేశాను. మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమా రాబోతోంది. రేపు పండక్కి, అంటే జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈ చిత్రం విడుదల కానుంది" అని తెలిపారు. ఈ ఈవెంట్‌లో విద్యార్థుల కేరింతల మధ్య నవీన్ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి బరిలో నవీన్ సినిమా అభిమానుల్లో జోష్ పెరిగింది. టికెట్ రేట్లు, ప్రేక్షకుల కష్టార్జితం గురించి నవీన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ప్రభాస్ పక్కన హీరోయిన్‌గా ఛాన్స్



ఇన్నాళ్లు తమిళం, మలయాళం భాషలలో వరుస అవకాశాలతో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్.. ఇప్పుడు తెలుగులోకి తెరంగేట్రం చేస్తుంది. కెరీర్ మొదట్లో తనను ఎంతో మంది విమర్శించారని తెలిపింది. ప్రస్తుతం ఈ అమ్మడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన కథానాయికగా నటిస్తుంది.మలయాళీ చిత్రపరిశ్రమలో ఆమె క్రేజీ బ్యూటీ. తక్కువ సమయంలోనే నటిగా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు.. తెలుగులో మాత్రం ఇప్పటివరకు ఒక్క సినిమా చేయలేదు. ప్రస్తుతం ప్రభాస్ సరసన నటిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ మొదట్లో ఎదురైన విమర్శలను బయటపెట్టింది. మలయాళీ చిత్రపరిశ్రమలో ఆమె క్రేజీ బ్యూటీ. తక్కువ సమయంలోనే నటిగా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు.. తెలుగులో మాత్రం ఇప్పటివరకు ఒక్క సినిమా చేయలేదు. ప్రస్తుతం ప్రభాస్ సరసన నటిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ మొదట్లో ఎదురైన విమర్శలను బయటపెట్టింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మాళవిక మోహనన్. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తూన్న ది రాజాసాబ్ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఈ బ్యూటీ మెగాస్టార్ చిరంజీవి మూవీలో నటిస్తున్నట్లు రూమర్స్ రాగా.. అవన్నీ అవాస్తవం అంటూ కొట్టిపారేసింది. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మాళవిక మోహనన్. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తూన్న ది రాజాసాబ్ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఈ బ్యూటీ మెగాస్టార్ చిరంజీవి మూవీలో నటిస్తున్నట్లు రూమర్స్ రాగా.. అవన్నీ అవాస్తవం అంటూ కొట్టిపారేసింది.ఈ అమ్మడు సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన పేట చిత్రంలో కీలకపాత్రలో కనిపించింది. తాజాగా మాళవిక మాట్లాడుతూ.. నటీనటులకు పర్ఫెక్ట్ లాంచ్ అవసరం అని అనుకున్నట్లు తెలిపారు. తాను కూడా పెద్ద సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలనుకున్నానని అన్నారు. ఈ అమ్మడు సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన పేట చిత్రంలో కీలకపాత్రలో కనిపించింది. తాజాగా మాళవిక మాట్లాడుతూ.. నటీనటులకు పర్ఫెక్ట్ లాంచ్ అవసరం అని అనుకున్నట్లు తెలిపారు. తాను కూడా పెద్ద సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలనుకున్నానని అన్నారు.దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు తనకు రజినీకాంత్ పేట సినిమాలో అవకాశం ఇచ్చారు. రజినీతో నటించే అదృష్టాన్ని వదులుకోవాలని అనుకోలేదు. కానీ ఆ సినిమా తర్వాత అలాంటి అవకాశాలు ఇచ్చారు. నటించే అదృష్టాన్ని లని అనుకోలేదు. కానీ ఆ సినిమా తర్వాత అలాంటి అవకాశాలు వచ్చాయి. ఇక పై సైడ్ రూల్స్ మాత్రమే వస్తాయని కొందరు అన్నారు.నటీనటులను ఇంత త్వరగా జడ్జ్ చేస్తారని అప్పుడే అర్థమైంది. ఒక పెద్ద సినిమా ఆఫర్ వచ్చినప్పటికీ కథ నచ్చకపోవడంతో రిజెక్ట్ చేశాను. నేను మంచి పాత్రలు మాత్రమే చేస్తానని చెప్పకనే చెప్పాను అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది ఈ అమ్మడు. నటీనటులను ఇంత త్వరగా జడ్జ్ చేస్తారని అప్పుడే అర్థమైంది. ఒక పెద్ద సినిమా ఆఫర్ వచ్చినప్పటికీ కథ నచ్చకపోవడంతో రిజెక్ట్ చేశాను. నేను మంచి పాత్రలు మాత్రమే చేస్తానని చెప్పకనే చెప్పాను అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది ఈ అమ్మడు.

# శాంటా క్లాస్‌లా మారిపోయిన అల్లు వారసుడు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో ఈ బుజ్జి స్టార్?కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తన తండ్రి నటించిన సినిమాల్లోని స్టెప్పులను రీక్రియేట్ చేస్తూ, అప్పుడప్పుడు తన అల్లరితో సోషల్ మీడియాను ఊపేస్తుంటాడు ఈ చిచ్చరపిడుగు. మెగా మరియు అల్లు ఫ్యామిలీస్ నుంచి వస్తున్న ఈ వారసుడికి నెట్టింట మిలియన్ల కొద్దీ అభిమానులు ఉన్నారు. తాజాగా ఈ బుజ్జి హీరో ఒక ప్రత్యేకమైన గెటప్‌లో మెరిశారు. ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వాతావరణం నెలకొన్న తరుణంలో, ఈ స్టార్ కిడ్ తనదైన శైలిలో వేడుకలను జరుపుకుంటూ కనిపించారు. ఈ క్యూట్ వీడియోను ఆయన తల్లి సోషల్ మీడియాలో పంచుకోవడంతో అది కాస్తా క్షణాల్లో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ వీడియోలో ఏముంది? ఆ స్టార్ కిడ్ ఎవరు?సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న ఆ బుజ్జి హీరో మరెవరో కాదు.. అల్లు అయాన్! అల్లు అర్జున్ తనయుడు అయాన్ తన తల్లి స్నేహ రెడ్డితో కలిసి క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న వీడియో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. అయాన్ తన సోదరి అల్లు అర్హాతో కలిసి కేక్ కట్ చేయడం, గిఫ్ట్స్ షేర్ చేసుకోవడం వంటి దృశ్యాలు ఈ వీడియోలో ఉన్నాయి. ఎప్పుడూ ఏదో ఒక వెరైటీ అల్లరితో వార్తల్లో ఉండే అయాన్, ఈసారి ఈ క్రిస్మస్ వీడియోతో అందరి మనసు గెలుచుకున్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను అల్లు ఫ్యామిలీ ఎంతో ఘనంగా జరుపుకుంటుంది. ఈ ఏడాది కూడా ఇంటిని ఎంతో అందంగా అలంకరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఐకాన్ స్టార్ కుమారుడు ఒక వినూత్నమైన అవతారంలో ఎరుపు రంగు దుస్తుల్లో ఎంతో ముద్దుగా కనిపిస్తున్నారు. తన సోదరితో కలిసి ఇంట్లో ఉన్న క్రిస్మస్ ట్రీ వద్ద ఆయన చేసిన అల్లరి నెటిజన్లను కట్టిపడేస్తోంది. ముఖ్యంగా ఆ వీడియోలో ఆయన పలికించిన హావభావాలు చూస్తుంటే, తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటున్నారని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.అల్లు అర్జున్? భార్య స్నేహా రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. తన పిల్లల ప్రతి చిన్న విషయాన్ని అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్రిస్మస్ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశారు. ఆ వీడియోలో అల్లు వారసుడు ఒక పెద్ద గిఫ్ట్ బాక్స్‌ను తెరుస్తూ, అందులో ఉన్న సర్‌ప్రైజ్‌ను చూసి ఎంతో ఆశ్చర్యపోతూ కనిపిస్తారు.

# ఈ సినిమాకు నేను ఎమోషనల్ అటాచ్ అయ్యాను

స్వప్న సినిమాస్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఛాంపియన్. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషించారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ పీపుల్స్ ఛాంపియన్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్ మీట్ లో హీరో రోషన్, హీరోయిన్ అనస్వర రాజన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.పీపుల్స్ ఛాంపియన్ సక్సెస్ మీట్ లో హీరో రోషన్ మాట్లాడుతూ.. మీడియా అందరికీ థాంక్యు సో మచ్. ఛాంపియన్ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ ప్రాజెక్టుకి నేను ఎమోషనల్ అటాచ్ అయ్యాను. స్వప్న అక్క నాకు ఎంతగానో సపోర్ట్ చేసింది. తనకి సినిమా అంటే చాలా పాషన్ సినిమా కోసం ఏమైనా చేస్తుంది. కిరణ్ గారికి థాంక్యూ, అలాగే జీకే గారికి, మా నిర్మాతలు అందరికీ థాంక్యూ సో మచ్. కళ్యాణ్ చక్రవర్తి గారితో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఇప్పటినుంచి ఆయన నటన కొనసాగించాలని కోరుకుంటున్నాను. ఆయన ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఆయన మాకు ఒక ఇన్స్పిరేషన్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను, మిక్కీ గారు బ్లాక్బస్టర్ ఆల్బమ్ ఇచ్చారు. ఆయన పాటలే చాలా పెద్ద ఎత్తున ప్రమోషన్స్ చేసుకుంటూ వెళ్లాయి. ఆయన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయింది. అనస్వర చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. తనతో మళ్ళీ కలిసి పనిచేయాలని ఉంది. ఈ సినిమాని ఇండస్ట్రీలో చాలా మంది సపోర్ట్ చేశారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఛాంపియన్ ఎప్పటికీ నాకు స్పెషల్ ఫిలిం. నాకు ఈ స్క్రిప్ట్ ఇచ్చిన ప్రదీప్ గారికి థాంక్యూ. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా మా అందరికీ స్పెషల్. ఇది ఫ్యామిలీ మూవీ. అందరూ కూడా ఫ్యామిలీతో కలిసి వెళ్లి చూడాలని కోరుకుంటున్నాను అని రోషన్ అన్నారు. .రోయిన్ అనస్వర రాజన్ మాట్లాడుతూ.. సినిమాకి అద్భుతమైన విజయాన్ని ఇచ్చి మమ్మల్ని ఛాంపియన్స్ చేసిన ఆడియన్స్ కి థాంక్యూ. ఛాంపియన్ నా మొదటి తెలుగు సినిమా. థియేటర్స్ లో కూర్చుని ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఇలాంటి ఎక్స్పీరియన్స్ ని నేను గతంలో ఎప్పుడూ చూడలేదు. గిరగిరా నా ఫేవరెట్ సాంగ్. మిక్కీ గారు అద్భుతమైన ఆల్బమ్ క్రియేట్ చేశారు. చంద్రకళ పాత్ర ఇచ్చిన ప్రదీప్ అన్నకి థాంక్యూ. సప్న గారి సపోర్ట్ కి థాంక్యూ. సినిమాకి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ఆడియన్స్ అందరికీ థాంక్యూ.. అని అనస్వర రాజన్ తెలిపింది.



Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com